నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# వనపర్తి

శుక్రవారం 17 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 17, 2023 | WANAPARTHY | పేజీలు : 12 PAGES



ఖిల్లా ఘణపురం మండలంలో ప్రచారంలో భాగంగా వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# ప్రచార హోరు

- క్యాంపెయిన్‌కు మిగిలిన గడువు 12 రోజులే..
- విజయమే లక్ష్యంగా పార్టీల అడుగులు
- ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నేతలు
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ పార్టీ
- జరిగిన సంక్షేమం, అభివృద్ధితోపాటు మ్యానిఫెస్టో అంశాలు వివరిస్తూ ముందుకు..
- ఉపసంహరణల తర్వాత పొలిటికల్ హీట్

9



జిల్లా కేంద్రంలోని 30వవార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అసెంబ్లీ ఎన్నికల్లో రెండో ఘట్టానికి తెర లేచింది. నామినేషన్ల దాఖలు.. ఉపసంహరణ ప్రక్రియ సజావుగా ముగియడంతో ఇక ప్రచార పర్వం ఊపందుకోనున్నది. వనపర్తి సెగ్మెంట్ నుంచి 13 మంది బరిలో ఉండగా.. ఇంకా క్యాంపెయిన్‌కు 12 రోజుల గడువు మాత్రమే మిగిలి ఉన్నది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. క్యాడర్‌ను సమాయత్తం చేస్తూ చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరినీ కలుపుకొంటూ ముందుకు సాగుతున్నారు. దీంతో పొలిటికల్ హీట్ మొదలవగా.. గెలుపే లక్ష్యంగా రాజకీయ పార్టీలు వ్యూహరచన రచిస్తున్నాయి. విజయమే లక్ష్యంగా ఆయా పార్టీలు అడుగులు వేస్తున్నాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నేతలు పడ్డారు. కాగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకెళ్తున్నది. గడప గడపకూ గులాబీ శ్రేణులు వెళ్లి సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో గ్రామాల్లో అందుబాటులో ఉంటున్న రైతుల వద్దకు వెళ్లి మ్యానిఫెస్టోలోని హామీలను తెలియజేస్తున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి నెలకొనగా.. కారు జోరును అందుకోలేక ప్రతిపక్షాలు బేజారవుతున్నాయి.

- వనపర్తి, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ)

# పనిచేసే వారికి పట్టంకట్టాలి

- అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి
- బీఆర్ఎస్‌కు అండగా నిలబడాలి
- నమ్మకద్రోహం చేసిన వారికి గుణపాఠం తప్పదు
- బీడు భూములను మాగాణుల్లా మార్చాం
- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీని ఇవ్వాలి
- ఎన్నికల ప్రచారంలో మంత్రి నిరంజన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నేత చెన్నరాములు

12

'పనిచేసే వారికే ప్రజలు పట్టం కట్టాలి.. వనపర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశమిస్తే మరింత ప్రగతి చేసి చూపిస్తా.. సీఎం కేసీఆర్ సహకారంతో కృష్ణానీటిని తీసుకొచ్చి ప్రతి ఎకరానూ తడపడంతో నేడు పచ్చని మాగాణుల్లా మారాయి.. ప్రతి కుటుంబం ఏదో రూపంలో సర్కారు సాయం పొందాయి.. వారంతా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలి'.. అని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం ఖిల్లాఘణపురం మండలంలో మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యూషతో కలిసి నిరంజన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేండ్లు పార్టీకి విధేయుడిగా ఉండి ఎమ్మెల్యే సీటు కోసం పార్టీకి నమ్మకద్రోహం చేసి వేరే పార్టీలోకి వెళ్లిన నేతకు ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎన్నో మంచి పనులు చేసిన బీఆర్ఎస్‌కు ఓటేసి కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం బీఎస్పీ నియోజకర్గ ఇన్‌చార్జి నాగమోని చెన్నరాములు, 50 మంది ముదిరాజ్ సంఘం, ఇతర పార్టీల నాయకులు గులాబీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

- ఖిల్లాఘణపురం, నవంబర్ 16

# ఎన్నికల ఖర్చును నమోదు చేయాలి

- ఫలితాలు ప్రకటించిన 30 రోజుల్లోగా ఖర్చుల లెక్కలు అందజేయాలి
- నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు
- సమీక్షలో ఎన్నికల వ్యయ పరిశీలకులు సోమేశ్ మిశ్రా
- పాల్గొన్న జిల్లా పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి

వివరాలు 2లో..





ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష చేస్తున్న అధికారులు

# డైరన్‌కు సిద్ధం చేయాలి

- నీటి పారుదల శాఖ సీఈ హమీద్‌ఖాన్
- ఏదుల పంప్‌హౌస్ పనులపై సమీక్ష

9



ఏదుల రిజర్వాయర్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న నీటి పారుదలశాఖ అధికారులు

# వైభవంగా శేషవాహన సేవ

- కనుల పండువగా కురుమూర్తి ఉత్సవాలు
- తరలివస్తున్న భక్తులు

9

# పీటలపై ఆగిన పెండ్లి

- తాళికట్టే నిమిషం ముందు నో చెప్పిన పెండ్లి కూతురు
- కొత్తకోట మండలంలో ఘటన

9